# కేతిరెడ్డిపల్లిలో యువ న్యాయవాది దారుణ హత్య కేసు నిందితుల అరెస్ట్



వివరాలు 7లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 6, ఫిబ్రవరి 2026
www.prajajyothinews.com
పేజీలు :10



## మంఖాల్ రావి కుంట చెరువును

# మాయం చేసే కుట్ర

- రావి కుంట చెరువును మాయం చేస్తున్న పట్టించుకోని అధికారులు
- జెసిపితో అక్రమంగా మట్టి నింపుతున్న వాహనాలు అడ్డుకున్న గ్రామస్తులు
- చెరువును మాయం చేస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్ శివగల్ల యాదయ్య,
- మాజీ ఉప సర్పంచ్ సుందర్

మహేశ్వరం ఫిబ్రవరి 05,(ప్రజా జ్యోతి)మంఖాల్ రావి కుంట చెరువును మాయం చేసే కుట్ర జరుగుతుందని మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్శివగల్ల యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ సుందర్ఆందోళన వ్యక్తం చేశారు.మహేశ్వరం మండలం మంఖాల్ గ్రామంలో 67వ వార్డు పరిధిలో సర్వేనెంబర్ 615, 614, లో రావి కుంట చెరువు కబ్జాకు గురవుతున్న మహేశ్వరం మండలం రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్ శివగల్ల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ సుందర్, స్థానికులు ఊళ్ళ వెంకటేష్ యాదవ్, జగదీష్యాదవ్, ఆరోపించారు, చెరువులు, కుంటలు, కబ్జా కాకుండా ప్రభుత్వం వాల్టో చట్టం తీసుకొచ్చిన సంబంధిత అధికారులు ల్యాండ్ మాఫియాకు, కబ్జాదారులతో కుమ్మక్కై చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు అని స్థానికులు విమర్శించారు , చెరువుకున్న ఫుల్ ట్యాంక్ లెవెల్ ( ఎఫ్ టి ఎల్ ) ఉన్న హద్దు రాళ్లు తొలగించి 10 టిప్పర్ వాహనాలలో, రెండు

వివరాల5లో..

## మంచినీటి రిజర్వాయర్ల నిర్మాణానికి వేగం పెంచాలి

-అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



వివరాలు 3లో..

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

- మాజీమంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి
- బిఆర్ఎస్ అభ్యర్థులు జాహేద్, చాకలి గూడెం పాండు గెలుపు కోసం ప్రచారం



## తాండూర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం

-కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
-అభివృద్ధికి బాటలు వేయండి
-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం!

### - అభివృద్ధిని చూసి ఓటు వేయండి

### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధవల్గారి గోపాల్ రెడ్డి



**చేవెళ్ల, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అవకాశం కల్పించాలని ప్రజలను కాంగ్రెస్ పార్టీ 8 వ వార్డ్ అభ్యర్థి ధవల్గారి గోపాల్ రెడ్డి కోరారు. చేవెళ్ల మున్సిపాలిటీ 8 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధవల్గారి గోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. పదవి ఉన్నా లేకున్నా గ్రామ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎప్పుడూ కృషి చేశానని, భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. ప్రజలందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. వార్డు సంబంధించిన తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్యం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళ అభివృద్ధి, వృద్ధులు మరియు వికలాంగులకు సంక్షేమ పథకాల అమలు వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. గెలిపిస్తే వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను ఆదరించి గెలిపించాలి

### -బీఆర్ఎస్ పార్టీ నాయకులు





**శామీర్ పేట్, ఫిబ్రవరి 05,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని మూడుచింతలపల్లి మున్సిపాలిటి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జులు గజ్జెల నాగేష్, భద్రారెడ్డి, సామల సందీప్ రెడ్డి లు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం పొన్నాల్ లోని 11,12 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గా అవకాశమిస్తే వార్డు అభివృద్ధికి పాటుపడతానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొల్లాస్ రాజు అన్నారు. పార్టీలకతీతంగా వార్డును అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అన్నారు. ప్రజల యొక్క ఆశీరార్వదం తనకు కావాలని ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు అభ్యర్థినీ గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి మ్యాడ బోయిన మౌనిక శివ వీరప్రసాద్ తెలిపారు. ప్రజల యొక్క ఆశీర్వాదం తనకు కావాలని ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో వార్డులను అభివృద్ధి చేస్తామని, గతంలో కూడా వారి సహకారంతో గ్రామంలోని అన్ని సిసి రోడ్లు,త్రాగునీటి సౌకర్యం, రైతులకు 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా, వంటి వాటిని ప్రజలకు అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ అగ్రనేత కెసిఆర్ కు, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డికే చెందుతుందనీ,వారి సహకారంతో వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులో ఉంటామని వారు తెలియజేశారు.

# పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలికవసతుల కల్పనే లక్ష్యంగా రూ. 17 కోట్ల 33 లక్షల రూపాయల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన. డివిజన్ లో శంకుస్థాపన చేసిన కార్యక్రమం వివరాలు తారానగర్ లో రూ. 32 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టేబోయే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన. హుడా ట్రేడ్ సెంటర్ పార్క్ వద్ద (రైల్ విహార్ పార్క్, హుడా ట్రేడ్ సెంటర్ పార్క్, సెంట్రల్ పార్క్ ఫేస్ 1, సెంట్రల్ పార్క్ ఫేస్ 2, కామ్లెట్ లేఔట్ పార్క్) లలో రూ. 1 కోటి 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే అవుట్ డోర్ ఓపెన్ జిమ్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. రైల్ విహార్ – ఓల్డ్ ఎంఐజి రోడ్డు నల్లగండ్ల ఫ్లైఓవర్ వద్ద రూ. 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే (డెవలప్మెంట్ అఫ్ స్పోర్ట్స్ అరేనా) మల్టీపర్పస్ కోర్ట్, టర్ఫ్ గ్రౌండ్, క్రికెట్ మరియు ఫుట్ బాల్ కోర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన. సురభి కాలనీలో రూ. 46 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు. రాష్ట్ర ప్రజలకు సుస్థిర పాలన అందించడం లక్ష్యంగా తెలంగాణ సర్కార్ ముందుకు సాగుతుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బస్తీ కమిటీ మెంబర్స్, బూత్ కమిటీ మెంబర్స్, మహిళా నాయకురాళ్లు, యువ నాయకులు,తదితర కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**బోయినపల్లి, ఫిబ్రవరి 05. ప్రజా జ్యోతి:** బోయినపల్లి సీబీడీ పరిధిలోని 11 కేవీ ఫీడర్లపై చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనుల కారణంగా ఫిబ్రవరి 06 శుక్రవారం న పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టీజీఎస్పిడిసిఎల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు శ్రీ సాయి కాలనీ, ప్లాసీ లైన్స్ పరిధిలోని ప్రాంతాలు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ఏఓఎల్ ఫీడర్ ప్రాంతాలు, మధ్యాహ్నం 2. 30 నుంచి 3. 30 గంటల వం–కు పంచాయతీ కాలనీ పరిధి, అలాగే మధ్యాహ్నం 4 నుంచి 5 గంటల వరకు పార్క్ వ్యూ, గ్రీన్ వ్యూ, శంకర్ ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచే అవకాశం ఉందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

# క్యాటీ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం ఈస్ట్ మారేడ్ పల్లి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి):** శ్రీచైతన్య పాఠశాల బ్రాంచ్ విద్యార్థులు క్యాట్ ఫలితాలలో అద్భుతమైన ఫలితాలు సాధించారని మహిదీపట్నం శ్రీచైతన్య విద్య సంస్థల ఏజీఎంబి. కృష్ణ తెలియజేశారు. గత సంవత్సరం 2025 డిసెంబర్ నెలలో దేశవ్యాప్తంగా జరిగిన క్యాట్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ పరీక్షలో 41 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి నగదు బహుమతిని సాధించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభతో విద్యార్థులకు నగదు బహుమతితోపాటు బంగారు పతాకాలు, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రమ్యగారు మాట్లాడుతూ... ఎలాంటి పోటీ పరీక్షలు అయినా శ్రీచైతన్య విద్యార్థులు ముందుంటారని తెలియ చేయడానికి ఈ ఫలితాలే మా నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎంబి కృష్ణగారు, ఆర్. ఐ చక్రిగారు, అకాడమిక్ కోఆర్డినేటర్ జైపాల్ రెడ్డిగారు, ప్రిన్సిపల్ రమ్యగారు, డీన్ భిక్షపతి, సి అండ్ ఐకాన్ ఇన్‌ఛార్జీలు స్వప్న అనిల్, ఒలంపియాడ్ ఇంచార్జీ హారతి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

# కందాడ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### - సేవే లక్ష్యం.. అభివృద్ధి ధ్యేయం

### - బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కావలి లక్ష్మీ రవీందర్ యాదవ్





**చేవెళ్ల, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** కందాడ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కావలి లక్ష్మీ రవీందర్ యాదవ్ అన్నారు. కందాడ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కావలి లక్ష్మీ రవీందర్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతు న్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల కష్టాలు తెలిసి నవాడిగా కందాడ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. సేవ చేయడమే తన లక్ష్యమని, అభివృద్ధే తన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేసేందుకు మరో అవకాశం ఇవ్వాలని, గెలిపిస్తే పనితోనే తన నిజాయితీని నిరూపిస్తానన్నారు. వార్డులో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపా లు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళా సంఘాలకు ప్రోత్సా హం, వృద్ధులు వికలాంగులకు సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటానన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, గత పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టుగా నిరంతరం అందుబాటులో ఉంటూ వార్డు పురోగతికి కృషి చేస్తానని లక్ష్మీ రవీందర్ యాదవ్ అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి కదలికే కవచం: గంటల తరబడి కూర్చోవడం ప్రమాదకరం..




**కాప్రా, ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)** గంటల తరబడి ఒకే చోట కూర్చునే అలవాటు ధూమపానం కన్నా ప్రమాదకరమని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ జనరల్ మెడిసిన్ విభాగం కన్సల్టెంట్ డాక్టర్ శ్రీకరణ్ ఉద్దేశ్ హెచ్చరించారు. శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఊబకాయం, మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రతి 45 నిమిషాలకు ఒకసారి లేచి నడవడం, రోజుకు కనీసం 8 వేల అడుగులు వేయడం, వారానికి 75 నిమిషాల వ్యాయామం, రెండు రోజుల స్ట్రెంత్ ట్రైనింగ్ అవసరమని సూచించారు. అలాగే రోజుకు కనీసం 7 గంటల నిద్ర తప్పనిసరని చెప్పారు. ఆహారంలో పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, ఎర్ర మాంసం, ప్రాసెస్ చేసిన ఆహారం తగ్గించాలని, మొక్కల ఆధారిత ప్రోటీన్లకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందే జాగ్రత్తే మేలని, క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ధండమూడి ఎన్‌క్లేవ్ కాలనీ దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల దైవసేవలో పాల్గొన్న బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్పు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి)** జీడిమెట్ల ధండమూడి ఎన్‌క్లేవ్ కాలనీలోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన 4వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన అభరణాలు, పట్టువస్త్రాల ఊరేగింపు కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.ఎల్. పి. విప్పు ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవడంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పెద్ది సురేష్, ప్రధాన కార్యదర్శి కుమార్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పుప్పాల భాస్కర్, చీరాల రమేష్ మరియు ఇతర సభ్యులు. కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి:

### - ఆశా వర్కర్స్ యూనియన్



**మల్లాపూర్, ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని యూనియన్ నాయకురాలు లత పిలుపునిచ్చారు. గురువారం మల్లాపూర్ యు. పి. హెచ్. సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో కలిసి ఆరోగ్య కేంద్ర వైద్యుడికి తమ డిమాండ్లతో కూడిన మెమొరండంను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆశా వర్కర్లపై పనిభారం పెరుగుతున్నప్పటికీ తగిన వేతనం, ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లకు కనీస హక్కులు కూడా కల్పించకపోవడం అన్యాయమని అన్నారు. నెలకు రూ. 26 వేల వేతనం, రూ. 10 వేల పెన్షన్ మంజూరు చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకులు ఉన్నికృష్ణతో పాటు మల్లాపూర్ యు. పి. హెచ్. సి ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## రోడ్డును కబ్జా చేసిన విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని

**- జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన**

**- కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి**



**మహేశ్వరం, ఫిబ్రవరి 05, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ లోని నాదర్గుల్ డివిజన్ వివేకానంద కాలనీలో సర్వే నంబర్ 49 పార్ట్ 56 లో ఉన్నటువంటి విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం కాలనీ కి సంబంధించిన ప్రధాన రహదారిని కబ్జా చేసి ప్రహరీ గోడను నిర్మించి కాలనీ వాసులకు రోడ్డు లేకుండా చేశారని ఈ సందర్భంగా కాలనీవాసులు అందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ని వారు ఆశ్రయించగా, రామకృష్ణారెడ్డి గారు వెంటనే స్పందించి శంషాబాద్ జోనల్ కమిషనర్ కి వినతి పత్రం




ద్వారా అధికారిక ఫిర్యాదు చేయడం జరిగింది. అనుమతించిన లేఅవుట్ ప్రకారం ప్రజల వినియోగానికి కేటాయించిన రోడ్డును అక్రమంగా ఆక్రమించి గేట్లు, గోడలు నిర్మించడం వల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రామకృష్ణారెడ్డి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అక్రమ కబ్జా కారణంగా పలువురు ప్లాట్ యజమానులకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే స్పందించి, అక్రమంగా కబ్జా చేసిన రోడ్డు స్థలాన్ని స్వాధీనం చేసుకుని, ప్రజలకు తిరిగి రోడ్డు వినియోగంలోకి తీసుకురావాలని రామకృష్ణారెడ్డి గారు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, అవసరమైతే ప్రజల తరఫున మరింత పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ గౌడ్, అరవింద్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు పై ఎమ్మెల్యేకు వినతి పత్రం

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సూర్యోదయ కాలనీ మరియు వీరన్నగుట్ట వాసులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పలు సమస్యల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యోదయ కాలనీవాసులు మాట్లాడుతూ దాదాపు అన్ని అభివృద్ధి పనులు మీరు మంజూరు చేయడం జరిగిందని, కొన్నిచోట్ల సబ్ రోడ్ల నందు సీ.సీ.రోడ్లు మంజూరు చేయాలని కోరారు. మరియు వీరన్నగుట్ట వాసులు మాట్లాడుతూ గతంలో డ్రైనేజీ మరియు రోడ్లు మంజూరు కావడం జరిగింది అని కావున వెంటనే పనులు ప్రారంభం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సూర్యోదయ కాలనీ నందు నూతన సీ.సీ.రోడ్లు మంజూరుకు తన వంతు సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వీరన్నగుట్ట నందు పనులు ఇప్పటికే ప్రారంభం కావాల్సి ఉందని కానీ కొందరు తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి అట్టి పనులకు అడ్డం పడడం జరుగుతుంది అని అన్నారు. ఏదీ ఏమైనా ఎన్ని అడ్డంకులు వచ్చిన అతి త్వరలోనే అట్టి పనులు తప్పకుండా ప్రారంభం చేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో యువ నాయకులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, కాలనీవాసులు



నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘుయాదవ్, నర్సింహారావు, ఉదయ్ రెడ్డి, నర్సింహాయాదవ్, కె.కె. ఎల్.గౌడ్, చిన్నయాదవ్, దనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి రిజర్వాయర్ల నిర్మాణానికి వేగం పెంచాలి

**-అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 05.(ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రతిపాదిత మంచినీటి స్టోరేజ్ గ్రౌండ్ లెవెల్, ఎలివేటెడ్ లెవెల్ రిజర్వాయర్ల నిర్మాణాన్ని అత్యంత వేగంగా ప్రారంభించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 2 రోజుల క్రితం హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ( హెచ్ఎండబ్ల్యూఎస్) మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కలిసి రిజర్వాయర్ల నిర్మాణంపై చర్చించిన ఎమ్మెల్యే, గురువారం హెచ్ఎండబ్ల్యూఎస్ డైరెక్టర్ శ్రీధర్, చీఫ్ జనరల్ మేనేజర్ మహేష్, డిప్యూటీ జనరల్ మేనేజర్ అభిలాష్ తో పాటు కంటోన్మెంట్ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులు రాజ్ కుమార్, శశాంక్ తో కలిసి తిరుమలగిరి లోని వాటర్ పంప్ హౌస్ ప్రాంగణంలో ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ప్రజల త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన స్థలాన్ని ఖరారు చేసి రిజర్వాయర్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి కానీ, తన తరఫున కానీ ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైనా అందిస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి గారిని స్వయంగా కలిసి అవసరమైనన్ని నిధులు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు నాగినేని సరిత పాల్గొన్నారు.



# శ్రీ పాండురంగ భజన మందిరం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

**- 25 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం: కార్పొరేటర్ ముద్దం**





**బోయినపల్లి, ఫిబ్రవరి 05. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ పరిధిలోని మాల బస్తీలో గల శ్రీ పాండురంగ భజన మందిరం నూతన భవన నిర్మాణానికి గురువారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. 1952 సంవత్సరంలో నిర్మితమైన ఈ భజన మందిరాన్ని ఆధునీకరించి కొత్త భవనంగా నిర్మించేందుకు జీహెచ్ఎంసీ నిధులు 25 లక్షల రూపాయలతో పనులు చేపట్టారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు సహకారంతో, ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జీహెచ్ఎంసీ ఏఈ సౌందర్యతో కలిసి కొబ్బరికాయ కొట్టి అధికారికంగా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, భజన మందిరం స్థానికుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక అవసరాలకు కేంద్రబిందువుగా ఉండాలని, బస్తీ అభివృద్ధిలో భాగంగా ఇటువంటి పనులు మరిన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రీ యాదగిరి, శశికళ, కొమరమ్మ, మల్లేశ్వరి, కళావతి, రేణుక, పద్మ, సుమ, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే బస్తీ వాసులు ప్రదీప్ కుమార్, సత్యనారాయణ, టీవీఎస్ రాజు, రామారావు, నర్సింగరావు, సూరజ్, టీవీ సత్యనారాయణ, జి. నర్సింగ్ రావు, ఉమేష్, చంటి, ప్రశాంత్, శీను, శివ, నవీన్‌తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశార

# జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 7న 14వ స్నాతకోత్సవం

**- 82,547 మంది విద్యార్థులకు యూజీ, పీజీ, పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం**

**- యూనివర్సిటీ వి సి కిషన్ కుమార్ రెడ్డి**




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి) :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ పద్నాలుగవ స్నాతకోత్సవం ఈనెల 7న నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ వి సి కిషన్ కుమార్ రెడ్డి ప్రకటించారు. స్నాతకోత్సవం అనంతరం విశ్వవిద్యాలయం సాధించిన ముఖ్యమైన అకడమిక్, పరిపాలనా, పరిశోధనా, అభివృద్ధి సంబంధిత మైలురాళ్లను ఈ సందర్భంగా ప్రకటిస్తామన్నారు. మొత్తం 82,547 మంది విద్యార్థులకు యూజీ, పీజీ, పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం చేయబడతాయి. వీటిలో 87 డాక్టరల్ డిగ్రీలు ఉన్నాయి. ఈ సంవత్సరానికి విశ్వవిద్యాలయం 71 గోల్డ్ మెడల్స్‌ను ప్రవేశపెట్టినట్టు వీసీ తెలిపారు. పరిపాలనను మరింత సమర్థవంతంగా, శ్రద్ధతో నడిపించేందుకు ముఖ్యమైన నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టామన్నారు. వివరాలను విసి గురువారం జె ఎన్ టి యు లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.

# బిఆర్ఎస్ ని వీడి కాంగ్రెస్ లో చేరిన బైరాగిగూడ సర్పంచ్ పల్స కృష్ణగౌడ్

**- కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్న నేతలు**



**మహేశ్వరం, ఫిబ్రవరి 05, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, మహేశ్వరం నియోజకవర్గం కోసం నిరంతరం శ్రమిస్తున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు బీఆర్ఎస్ నేతలు. కందుకూర్ మండలం బైరాగిగూడ సర్పంచ్ పల్స కృష్ణగౌడ్ సహా పలువురు నాయకులు మూడు రంగుల కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కె ఎల్ ఆర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. బి ఆర్ ఎస్, బీజేపీ పార్టీలు మహేశ్వరం నియోజకవర్గంలో ఉనికిని కోల్పోతున్నాయని స్పష్టం చేశారు. బైరాగిగూడ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని గులాబీపార్టీని వీడి కాంగ్రెస్ లో చేరినట్లు కృష్ణగౌడ్ తెలిపారు. కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దూరదృష్టి, ఫ్యూచర్ సిటీ, మహేశ్వరం అభివృద్ధిపై విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. కె ఎల్ ఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరటం సంతోషంగా ఉందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు పాల్గొన్నారు.

# సేవ చేస్తా... గెలిపించండి

**- బిఆర్ఎస్ అభ్యర్థి తలారి యాదయ్య**

**- జోరుగా ఉత్సాహంగా బిఆర్ఎస్ ప్రచారం**



**చేవెళ్ల ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):** ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలారి యాదయ్య అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో వార్డులో జోరుగా ఉత్సాహంగా ప్రచారాన్ని చేపట్టారు. ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పోటీ చేస్తున్నానని. ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే వార్డు రూపు రేఖలు మారుస్తానన్నారు. మీలో ఒకడిగా మీ కష్టాలు తెలిసిన వాడిగా మీ సమస్యను నా సమస్యగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎల్లప్పుడు ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ప్రజలంతా ఆశీర్వదించి 14వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని ప్రజలను కోరారు.

# బిజెపితోనే మున్సిపల్ అభివృద్ధి

**- బిజెపి కౌన్సిలర్ గా గెలిపించండి**

**- బిజెపి అభ్యర్థి శేరి విజయలక్ష్మి బాల్ రెడ్డి**



**చేవెళ్ల, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని 6వ వార్డు బిజెపి అభ్యర్థి శేరి విజయలక్ష్మి బాల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆమె 6 వార్డులో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకుని మద్దతు కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పట్టణ అభివృద్ధికి బలాన్నిస్తాయని, బిజెపికి అవకాశం ఇస్తే వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజల సహకారం, ఆశీస్సులతో గెలిచి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని, అభివృద్ధి కోసం కమలం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు.

# మున్సిపల్ ఎన్నికల ఖర్చులపై అవగాహన సమావేశం



**చేవెళ్ల ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ఖర్చుల విధి విధానాలపై వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి ఏజెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశం అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ మరియు మున్సిపల్ కమిషనర్ చేవెళ్ల శ్రీ ఎస్. వెంకటేశం ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ అబ్దుల్ ఖాదర్, అకౌంట్స్ టీం ఆఫీసర్ శ్రీ కృష్ణయ్య హాజరై ఎన్నికల ఖర్చుల నిర్వహణ, ఖర్చుల లెక్కల నమోదు విధానం, సమయానుసారంగా నివేదికలు సమర్పించాల్సిన అవసరంపై వివరించారు. ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఖర్చుల విషయంలో పారదర్శకత పాటించాల్సిన బాధ్యత అభ్యర్థులపై ఉందని అధికారులు సూచించారు. కార్యక్రమంలో పలువురు అభ్యర్థులు, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

# చికిత్సా పొందుతున్న వ్యక్తికి పరామర్శ



**తలకొండపల్లి ఫిబ్రవరి05 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి చెందిన మంద లక్ష్మణ్ గుండె సమస్యతో బాధపడుతూ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం చంద్రధన గ్రామ 4వ వార్డు సభ్యులు మైసగల్ల కిట్టు ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు భక్కి రాఘవేందర్ గురువారం ఉస్మానియా ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న మంద లక్ష్మణ్‌ను పరామర్శించారు. అనంతరం వారికి తక్షణ సహాయంగా రూ. 2వేల రూపాయలు మంద లక్ష్మణ్ బార్య సుమలతకు అందజేయడం జరిగింది. భక్కి రాఘవేందర్ డాక్టర్లతో మాట్లాడి మంద లక్ష్మణ్‌కు మెరుగైన వైద్యం అందించాలని వారు కోరారు.

# 2100 గజాల పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా

**ఆక్రమించిన పార్కు స్థలాలను కాపాడడంలో హైడ్రా కీలక పాత్ర**

**సంతోషం వ్యక్తం చేసిన నంది హిల్స్ కాలని వాసులు**



**మహేశ్వరం, ఫిబ్రవరి 05,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం, మీర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని నంది హిల్స్ కాలనీలోని 2100 గజాల పార్కు స్థలాన్ని హైడ్రా పరిరక్షించింది. కాలనీలో ప్రజావసరాల కోసం కేటాయించిన ఈ పార్కు స్థలంలో కొంత భాగాన్ని కొందరు రాజకీయ నాయకుల బై నంబర్ వేసి ఆక్రమించారు. నకిలీ లేఅవుట్లు సృష్టించారని కాలనీ వాసులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి రికార్డులను పరిశీలించిన అనంతరం ఆక్రమణలు జరిగినట్టు నిర్ధారించారు. వెంటనే చర్యలు తీసుకుని 2100 గజాల పార్కు స్థలాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకుని ప్రజావసరాలకు కాపాడారు. హైడ్రా చర్యలను స్థానికులు అభినందించారు. ప్రజావసరాలకు కేటాయించిన భూములను, పార్కులు, ఓపెన్ స్థలాలను ఆక్రమణల నుంచి కాపాడడంలో హైడ్రా కీలక పాత్ర పోషిస్తోందని కాలనీ వాసులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జీవనోపాధి కోసం ఆర్థిక ప్రోత్సాహం



**తలకొండపల్లి ఫిబ్రవరి05 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జీవనోపాధి కోసం గ్రామ మాజీ హనుమాన్ దేవాలయ చైర్మన్ మొక్తాల నర్సింహ గౌడ్ ఆర్థిక ప్రోత్సాహకంగా రూ. 5వేలు గురువారం అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సాకలి నరసింహ జీవనోపాధి కోసం హైదరాబాద్ నగరంలో ఐరన్ షాప్ పెట్టుకోవడానికి ఆర్థిక ఇబ్బందుల కారణంగా రాంపూర్ గ్రామ హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ మొక్తాల నర్సింహా గౌడ్ గురువారం రూ. 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. హైదరాబాదులో ఏర్పాటు చేసిన ఐరన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఐరన్ షాప్ యజమాని సాకలి నరసింహుని అభినందించారు. ఈ సందర్భంగా ఐరన్ షాప్ యజమాని వారి షాఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నయుమ్ మొద్దీన్,మాజీ సర్పంచ్ మిద్దెల శ్యాంసుందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి కృష్ణ,మాధు జంగారెడ్డి,కాకి లక్ష్మయ్య,వెంకటేష్,శివ,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలసిన సర్పంచ్ విజయ్ కుమార్

**గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి అందజేత**



**యాచారం, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** నందివనపర్తి గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. మంత్రినీ కలవడం నందివనపర్తి గ్రామ అభివృద్ధికి దోహదపడే ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నామని సర్పంచ్ అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్యం, ప్రజలకు అవసరమైన ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రికి వివరించారు. స్పందించిన మంత్రి గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలను శ్రద్ధగా పరిశీలించి, సాధ్యమైనంత మేర కేంద్ర ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నాయిని బుచ్చిరెడ్డి, గోగికర్ రమేష్, జలేందర్ రెడ్డి, ఒంగూరి మల్లేష్, పురుషోత్తం పాల్గొన్నారు.

# మంఖాల్ రావి కుంట చెరువును మాయం చేసే కుట్ర

- రావి కుంట చెరువును మాయం చేస్తున్న పట్టించుకోని అధికారులు
- జెసిపితో అక్రమంగా మట్టి నింపుతున్న వాహనాలు అడ్డుకున్న గ్రామస్తులు
- చెరువును మాయం చేస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్ శివగల్ల యాదయ్య,
- మాజీ ఉప సర్పంచ్ సుందర్







**మహేశ్వరం ఫిబ్రవరి 05,(ప్రజా జ్యోతి)** మంఖాల్ రావి కుంట చెరువును మాయం చేసే కుట్ర జరుగుతుందని మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్ శివగల్ల యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ సుందర్ ఆందోళన వ్యక్తం చేశారు. మహేశ్వరం మండలం మంఖాల్ గ్రామంలో 67వ వార్డు పరిధిలో సర్వేనెంబర్ 615, 614, లో రావి కుంట చెరువు కబ్జాకు గురవుతున్న మహేశ్వరం మండలం రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్ శివగల్ల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ సుందర్, స్థానికులు ఊళ్ళ వెంకటేష్‌యాదవ్, జగదీష్‌యాదవ్, ఆరోపించారు, చెరువులు, కుంటలు, కబ్జా కాకుండా ప్రభుత్వం వాల్టో చట్టం తీసుకొచ్చిన సంబంధిత అధికారులు ల్యాండ్ మాఫియాకు, కబ్జాదారులతో కుమ్మక్కై చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు అని స్థానికులు విమర్శించారు, చెరువుకున్న ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్ టి ఎల్) ఉన్న హద్దు రాళ్లు తొలగించి 10 టిప్పర్ వాహనాలలో, రెండు జెసిపిలతో మట్టిని తెచ్చి లెవెల్ చేయడం జరుగుతుంది, రావికుంట చెరువు కబ్జాకు పాల్పడుతుంటే స్థానికులు అడ్డుకుంటే, భూమాపియ్యవారు దౌర్జన్యానికి దిగుతున్నారని ఆరోపించారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువును కబ్జాకు పాల్పడుతున్న, వారిపై వాల్టో చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేసి చెరును కాపాడాలని కోరుతున్నారు, అడ్డుకున్న వారిలో మహేశ్వరం మార్కెట్ డైరెక్టర్ శివగళ్ళ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ కప్పల సుందర్, స్థానికులు ఊళ్ళ వెంకటేష్, యాదవ్, జగదీష్ యాదవ్, కే శ్రీనివాస్, ఆర్ ప్రకాష్, మంఖా ల్ రైతులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి మున్సిపాలిటీ ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

- ఆడబిడ్డల గౌరవానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట
- ఆడబిడ్డ బింద పట్టుకొని బయటికి వస్తే పదిమంది మగవాళ్ల కళ్ళు పడతాయి అని
- ఇంటింటికి నల్ల కనెక్షన్, కల్యాణ లక్ష్మితో పేదలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం
- మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి
- మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి
- ముదిగొండ సురేష్ యాదవ్,సునీల్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**మొయినాబాద్: ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** యెన్కెపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం – – బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని సబితా ఇంద్రారెడ్డి పిలుపుమొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ ప్రచారంలో భాగంగా గురువారం మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి యెన్కెపల్లిలో విస్తృతంగా పర్యటించి బీఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ముదిగొండ సురేష్ యాదవ్‌ను, 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా సునీల్‌ను బీఆర్‌ఎస్ పార్టీ అధికారికంగా నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో చారిత్రాత్మక పథకాలు అమలు చేశామని తెలిపారు. మహిళల గౌరవం, భద్రతపై కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. “ఆడబిడ్డ బింద పట్టుకొని బయటికి వస్తే పదిమంది మగవాళ్ల కళ్ళు పడతాయి… ఆ బాధ ఆడబిడ్డలున్న కుటుంబాలకే తెలుస్తుంది” అంటూ మహిళల జీవితాల్లో భద్రత ఎంత ముఖ్యమో వివరించారు. ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ఇచ్చి, ఎండాకాలం వచ్చిందంటే నీళ్ల కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. దసరా పండుగకు ముందే బతుకమ్మ చీరలు అందించి ఆడబిడ్డలకు గౌరవం ఇచ్చిన సంప్రదాయాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని గుర్తుచేశారు. ఎన్నికలు వచ్చినప్పుడే పథకాలు గుర్తుకొచ్చే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. రైతుల సంక్షేమానికి రైతుబంధు పథకం కింద ఎకరాకు రూ. 10,000 పెట్టుబడి సాయం అందించిన ప్రభుత్వం కేసీఆర్‌దేనని తెలిపారు. రూ. 15,000 ఇస్తానని మాటలు చెప్పి అమలు చేయని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మవద్దని విమర్శించారు. 24 గంటల విద్యుత్ సరఫరా తీసుకువచ్చిన కేసీఆర్‌ను మర్చిపోవద్దని, గతంలో ఏడు గంటల కరెంటుతో రైతులు పడిన ఇబ్బందులను గుర్తుచేశారు. పేద కుటుంబాల్లో పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి పథకం కింద రూ. 1,16,000 అందించి పెద్దన్నలా కేసీఆర్ నిలిచారని పేర్కొన్నారు. కరోనా సమయంలో ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఆపినా రైతులకు రైతుబంధు ఆపవద్దని చెప్పిన దూరదృష్టి కేసీఆర్‌కే చెల్లుతుందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం పేదల భూములపై కన్నేసి లాక్కోవడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఆరోపించారు. బీఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సురేష్ యాదవ్, సునీల్‌లను గెలిపిస్తే ప్రజల సమస్యలను రచ్చబండ వద్ద కూర్చొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ప్రజలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ ఇన్‌చార్జిలు జయ సింహ, అమృత్ చవాన్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న సతీష్, ఉద్యమకారుడు దేశముల ఆంజనేయులు, మండల అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి, నరోత్తం రెడ్డి, మల్లారెడ్డి, చింతకింది ప్రవీణ్ రెడ్డి, కాసింబౌలి సర్పంచ్ మాడి రాజేందర్ రెడ్డి, గంప కృష్ణ, యెన్కెపల్లి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కుమ్మరి రాము, గ్రామ అధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, కావలి సుభాష్ ముదిరాజ్, దపు కరంచంద్, చేవెళ్ల సునీల్, బత్తుల రాజేష్ గౌడ్, రవి ముదిరాజ్, విగ్నేష్, ప్రేమ్, శ్రీనివాస్, సాయి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో గౌడ సర్పంచులకు ఘన సన్మానం

### "నాగోల్ సుప్రజ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ విజయ్ కుమార్ గౌడ్



**ఎల్బీనగర్, ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన గ్రామ సర్పంచ్ ఎన్నికలలో సర్పంచులు యావత్ తెలంగాణ రాష్ట్రంలో గెలుపొందారు వారికి పంజాల జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సినీ నటుడు సుమన్,పంజాల, లోకేష్ గౌడ్, రేఖ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర మహిళా సంఘం, వైస్ ప్రెసిడెంట్,వేముల కొండల్ గౌడ్ , లింగస్వామి గౌడ్ జాజుల శ్రీనివాస్ గౌడ్, వట్టికూటి రామారావు గౌడ్, చెరుకు సుధాకర్ గౌడ్, తదితరులు హాజరై గౌడ సర్పంచులను ఘనంగా సన్మానించారు , ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుప్రజ హాస్పిటల్ ఛైర్మన్, విజయ్, మాట్లాడుతూ రాజకీయంగా ఆర్థికంగా సమాజంలో ఎదిగినప్పుడే గౌరవం ఉంటుంది, అదే తరహాలో అన్ని కులాల వ్యక్తులను ఒకటి చేసే ఐక్యత కేవలం గౌడ కులస్తులకు దక్కుతుంది, అదేవిధంగా సర్దార్ సర్వాయి పాపన్న 375 సంవత్సరాల క్రితమే బహుజనులు రాజ్యాధికారం దిశగా ప్రయాణించాలని పోరాటం చేసిన గొప్ప చక్రవర్తి అని తెలియజేశారు, ఇప్పటికీ కులవృత్తి మీద ఆధారపడి జీవనోపాధి పొందుతున్న గౌడ కులస్తులు ఎంతోమంది ఉన్నారు వారు ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీది నుండి కింద పడిన వారికి ఉచిత వైద్యం అందిస్తున్న మా సుప్రజా హాస్పిటల్ ఇప్పటికీ రెండు కోట్ల రూపాయల ఖర్చు చేశామని తెలియజేశారు ఈ సభాముఖంగా గౌడ సర్పంచులకు తెలియజేయునది ఏమనగా గ్రామంలో ప్రథమ పౌరులుగా ఉంటున్న మీరు మన కుల బంధువులకు మరియు గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని నేను కోరుకుంటున్నాను, ఈ కార్యక్రమంలో బొంగు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రైతులందరికీ న్యాయం జరగాలి

### సర్పంచ్ కోలన్ రమాదేవి మల్లారెడ్డి
### భూ సేకరణకు వ్యతిరేకంగా అఖిలపక్ష సమావేశం
### నాయకుల, రైతుల పెద్ద ఎత్తున నినాదాలు



**యాచారం, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):** రైతుల షరతులకు అంగీకరిస్తేనే లేదంటే ఎట్టి పరిస్థితుల్లోను ప్రభుత్వానికి భూములు ఇచ్చేది లేదంటూ రైతులంతా పెద్ద ఎత్తున నినదించారు. మొండిగౌరెల్లిలో 19, 68, 127 సర్వే నెంబర్లలోని అసైన్మెంట్ భూములు సేకరణకు వ్యతిరేకంగా సర్పంచ్ కోలన్ రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు నాయకులు, రైతులంతా ప్రాణాలైనా ఇస్తాం కాని భూములు ఇచ్చేది లేదంటూ తెగేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రైతుల ఐక్యత వర్ధిల్లాలని న్యాయం జరిగే వరకూ సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని గొంతు ఎత్తారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రైతులందరికీ న్యాయం జరగాలని ఎకరాకు రూ. 60 లక్షలు ఇవ్వాలని, రైతులకు ఎకరాకు ఒక ప్లాట్ ఇవ్వాలని, ఇంటికో ఉద్యోగం ఇలా రైతుల నిబంధనలకు కట్టుబడి ఉంటేనే భూములు ఇస్తామని లేనిపక్షంలో ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని చెప్పారు. ఇదే విషయమై నేడు గ్రామస్తులతో కలిసి తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ ను కలసి వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కే పట్టం కట్టండి



### - మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
### - మాజీ జెడ్పీటీసి కాలే శ్రీకాంత్
### - 15 వ వార్డు బండారి శైలజ నాగిరెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం

**చేవెళ్ల ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మొయినాబాద్ మాజీ జెడ్పీటిసి కాలే శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మాజీ జెడ్పీటిసి కాలే శ్రీకాంత్ ఆధ్వర్యంలో 16వ వార్డులో ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారం, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోందన్నారు. చేవెళ్ల మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేసి, మున్సిపల్ పీఠం కాంగ్రెస్‌కైవసం చేసుకుంటుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే పట్టణానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమని నేతలు పేర్కొన్నారు. అందుబాటులో ఉండి సేవ చేసే వారిని గెలిపించాలని ప్రజలను కోరారు.



## యెన్కెపల్లిలో బీజేపీ కౌన్సిలర్‌గా ముదిగొండ ప్రభాకర్ యాదవ్ గెలవడం ఖాయం
### మంగలి బాల్ రాజ్ ధీమ వ్యక్తం చేశారు



**మొయినాబాద్ :ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి)** యెన్కెపల్లి గ్రామంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా బీజేపీ యువ నాయకులు మంగలి బాల్ రాజ్ మాట్లాడుతూ యెన్కెపల్లి నుంచి బీజేపీ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్న ముదిగొండ ప్రభాకర్ యాదవ్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల్లో బీజేపీపై విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోందని, ప్రభాకర్ యాదవ్‌కు అన్ని వర్గాల నుంచి ఆదరణ లభిస్తున్నదని తెలిపారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారమే బీజేపీ లక్ష్యమని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో యెన్కెపల్లి ప్రజలు మార్పుకు ఓటు వేయాలని, బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంగలి బాల్ రాజ్ పిలుపునిచ్చారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆర్థిక సహాయం



**తలకొండపల్లి ఫిబ్రవరి05 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పంచాయతీకి చెందిన ఇశ్రాయపల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున రాసులపల్లి రాములయ్య అనారోగ్యంతో బాధపడుతూ పరమపదించారు. స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. వారికి స్థానిక నాయకుల ద్వారా తక్షణ సహాయంగా రూ. 3వేలు రూపాయలు,అలాగే శతాబ్ది టౌన్షిప్ ఎండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబానికి రూ. 4వేలు రూపాయలు ఆర్థిక సహాయంగా స్థానిక నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్జల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎంఏ అజీజ్,ఇస్రాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు కశి రెడ్డి ప్రకాష్ రెడ్డి,శ్రీశైలం,సాయికిరణ్,శ్రీశైలం ,నరేష్,ప్రసాద్, నవీన్,మహేష్,వెంకటేష్, బాలస్వా మి,ఎద్దుల వెంకటేశ్,బాలకృష్ణ, నరేష్,రాములయ్య,లక్ష్మయ్య,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంగ హామీలను నమ్మొద్దు మోసపోతారు

### - కష్టపడి పనిచేసే వారికి ఓటు వేయండి
### - యెన్కెపల్లి 9 వ వార్డ్ అభివృద్ధి నా లక్ష్యం
### - ముదిగొండ ప్రభాకర్ యాదవ్



**మొయినాబాద్: ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముదిగొండ ప్రభాకర్ యాదవ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దొంగ హామీలను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. రైతుల నుంచి భూములు లాక్కున్న సమయంలో అండగా నిలిచింది తానేనని ఆయన స్పష్టం చేశారు. కష్టకాలంలో రైతులకు ధైర్యం చెప్పి, సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడినట్టు తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే ఆయమ్మలకు కూడా సరైన జీతాలు ఇవ్వలేని వారే ఇప్పుడు పెద్ద పెద్ద హామీలు ఇస్తున్నారని విమర్శించారు. ప్రజలు వాస్తవాలను గమనించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. 9వ వార్డు అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ముదిగొండ ప్రభాకర్ యాదవ్ పేర్కొన్నారు.

## విద్యార్థులకు అండగా నిలుస్తున్న లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్



**తలకొండపల్లి ఫిబ్రవరి05 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధనలో గతనెల 29 మన గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కంటిపరీక్షల నిర్వహణ అనంతరం 15 మంది విద్యార్థులకు కంటి చూపు సమస్య ఉందని గుర్తించిన లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ 15 మంది విద్యార్థులకు కళ్లద్దాలు గురువారం పాఠశాలలలో అందించారు. ప్రముఖ ఆప్థమాలజిస్ట్ లయన్ చంద్రశేఖర్ కంటి సమస్యలు రాకుండా ఉండేందుకు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ గోవర్ధన్ రెడ్డి మాట్లా డుతూ.. లయన్స్ క్లబ్ అధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కంటి పరీక్షలు నిర్వహించి, సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కళ్ళద్దాల పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించి కళ్లద్దాల దాతలైన లయన్ మోహన్ రెడ్డిని, లయన్ పాండు రంగారెడ్డిని చంద్రధన, ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డిని, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గోవర్ధనరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమం అనంతరం రాంపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 5 మంది విద్యార్థులకు కంటి చూపు సమస్య ఉందని గుర్తించి, వారికి త్వరలోనే కళ్లద్దాల పంపిణీ చేస్తామని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ గంప శ్రీను, ట్రెజరర్ లయన్ శ్రీనివాస్ రెడ్డి, పిఆర్ఓ పాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ రాణి, వైస్ ప్రిన్సిపాల్ అరవింద్ కుమార్, మణిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు బాలరాజు, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యెన్కెపల్లి 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా డప్పు శ్రీనివాస్

### ఒక అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా



**మొయినాబాద్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** యెన్కెపల్లి గ్రామంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం వేగంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో యెన్కెపల్లి 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా డప్పు శ్రీనివాస్ బరిలోకి దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. వార్డులో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. అలాగే పారిశుధ్యం మెరుగుపరచడం, యువతకు ఉపాధి అవకాశాల కోసం కృషి చేయడం తన లక్ష్యమని అన్నారు. మహిళల భద్రత, వృద్ధుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతానని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని, రాజకీయాలకు అతీతంగా వార్డు అభివృద్ధే తన ప్రధాన అజెండా అని డప్పు శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## పాత్రికేయ కుటుంబానికి తలకొండపల్లి ప్రెస్ క్లబ్ సభ్యుల పరామర్శ



**తలకొండపల్లి ఫిబ్రవరి05 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధి లోని ఇస్రాంపల్లి గ్రామ వాస్తవ్యులు తలకొండపల్లి మనం దినపత్రిక రిపోర్టర్ రాచాలపల్లి రాజు యొక్క తండ్రి రాచాలపల్లి రాములు(70) అనారోగ్య కారణాల రీత్యా గురువారం తెల్లవారుజామున అకాల మరణం పొందారు. ఈ విషయంలో తలకొండపల్లి మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చప్పిడి తిరుపతయ్య ముదిరాజ్ అధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు తూర్పు శ్రీను, మీసాల మహేష్ తదితరులు పాల్గొని రాచాలపల్లి రాములు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మిత్రుడు రాజును పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

**- మాజీమంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి**
**- బిఆర్ఎస్ అభ్యర్థులు జాహేద్, చాకలి గూడెం పాండు గెలుపు కోసం ప్రచారం**



**చేవెళ్ల ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ పరిధిలో 11 వార్డు అభ్యర్థి ఎండి జాహేద్, 8 వ వార్డు అభ్యర్థి చాకలిగూడెం పాండు తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... కెసిఆర్ పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందాయన్నారు. ప్రతి గ్రామంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇంకా ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నాయన్నారు. మహిళలు నీళ్ల కోసం బిందెలతో దూరం నడిచి వెళ్లి పరిస్థితి ఉండకూడదని ఉద్దేశంతో ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు అందించిన అపర భగీరథుడు కేసీఆర్ అని అన్నారు. వృద్ధులకు పింఛన్లు రైతులకు రైతు బంధు, నిరుపేద ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కేసిఆర్ కి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఆగమయ్యాయని ప్రజలను హామీల పేరుతో మోసం చేశారన్నారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. కెసిఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని నువ్వు సీఎంగా ఉండే వాడివి కాదన్నారు. గత కెసిఆర్ పాలనలో జరిగిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మళ్లీ జరగాలంటే కెసిఆర్ మరోసారి సీఎం కావాలని తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అభివృద్ధి సంక్షేమం కావాలంటే బిఆర్ఎస్ రావాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు నేను అండగా ఉంటానని ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుంటాను అన్నారు. అభివృద్ధి చేసే బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్, పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పడకల్ గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు




**తలకొండపల్లి ఫిబ్రవరి05 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు ఎర్పాటు చేసినట్లు సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం పడకల్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఎర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో పొద్దుతిరుగుడు పంటలపై ఎన్ఎంఈఓ స్కీమ్ శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఈ శిక్షణలో 50 మంది రైతులకు అవగాహన కల్పించినట్లు సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్( ఎన్ఎంఈఓ ఓ ఎస్) కీమ్ కింద పొద్దుతిరుగుడు పంట సాగుపై రైతులకు అవగాహనతో పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. పడకల్ గ్రామంలోని సుమారు 20 మంది రైతుల పొలాలను అధికారులు సందర్శించి పొద్దుతిరుగుడు పంట స్థితిని పరిశీలించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దాదాపు 50మంది రైతులు పైగా పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా విత్తనాలు ఎంపిక, సర విత్తె సమయం, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ, పురుగు రోగ నియంత్రణ మరియు అధిక దిగుబడి సాధించే ఆధునిక పద్ధతులతో పాటుగా నూనె గింజల పంటల సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తదితర అంశాలపై చర్చించారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడం వల్ల వ్యవసాయ శాఖ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషా, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పద్మజ, ఏడిఏ ఆమనగల్ శోభారాణి, కెవికె శాస్త్రవేత్త హేమబిందు, పడకల్ గ్రామ సర్పంచ్ డోకూరి ప్రభాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ రాఘవేందర్, మాజీ ఎంపిటిసి నరసమ్మ, తలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి, తలకొండపల్లి వ్యవసాయ అధికారి రేణుకా చక్రవర్తిని, ఏఈఓలు శ్రీనాథ్, త్రైలోక్య మరియు గ్రామ వార్డు సభ్యులు హాజరై రైతులకు పంటల సాగుపై వివిధ రకాల మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేతిరెడ్డిపల్లిలో యువ న్యాయవాది దారుణ హత్య కేసు నిందితుల అరెస్ట్



**మొయినాబాద్: ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో యువ న్యాయవాది స్వప్న హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ దారుణ ఘటనకు పాల్పడిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ వెల్లడించారు. ఈ కేసును అత్యంత సీరియస్‌గా తీసుకున్న పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, ప్రత్యక్ష సమాచారం ఆధారంగా నిందితుల కదలికలను గుర్తించిన పోలీసులు చివరకు వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను పట్టుకునే క్రమంలో పోలీసులు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపగా, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు. హత్యకు గల కారణాలపై పోలీసులు లోతైన దర్యాప్తు చేపట్టినట్లు డీసీపీ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపర్చనున్నట్లు, కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. యువ న్యాయవాది స్వప్న హత్య కేసులో నిందితుల అరెస్ట్‌తో బాధిత కుటుంబానికి కొంత న్యాయం జరిగినట్టేనని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. పోలీసులు వేగంగా స్పందించి నిందితులను పట్టుకున్నందుకు స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

### -జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి



**మేడ్చల్, ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిలిపూర్ వార్డు లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, ఎల్లంపేట మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలిపెద్ది సుధీర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్సే ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తుందని, రూ. 1 కోటి 50 లక్షల నిధులు వార్డుకి కేటాయించామన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మున్సిపాలిటీ ప్రజల కోసం సమస్యలపై అసెంబ్లీలో ఎప్పుడైనా మాట్లాడటం జరిగిందా? సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తాం. బిఆర్ఎస్ ప్రభుత్వం గత పాలనలో దోచుకుంది తప్ప ప్రజలను పట్టించుకున్న పాపన పోలేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఇక్కడి గ్రామాలలో నీటి సమస్యను పట్టించుకోకుండా తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని కోట్ల రూపాయల అప్పుల పాలు చేసి అభివృద్ధిని మరిచిందని అన్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ జయ కేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నాయకులందరూ సమిష్టి కృషితో అభ్యర్థుల గెలుపునకై కృషి చేయాలని సూచించారు. ఈ

# బోయినపల్లి మాధవరం ఎస్టేట్స్‌పై చర్యలకు రంగం సిద్ధం

### -మాధవరం ఎస్టేట్స్‌పై నోటీసులు జారీ చేసిన కంటోన్మెంట్ బోర్డు

### -అక్రమ నిర్మాణాలపై చర్యలకు సిద్ధమైన బోర్డు అధికారులు

### -త కంటోన్మెంట్--జీహెచ్ఎంసీ పరిధుల వివాదంలో చిక్కుకున్న మాధవరం ఎస్టేట్స్



**బోయినపల్లి, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలో అక్రమంగా నిర్మితమైన మాధవరం ఎస్టేట్స్‌పై చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమయ్యారు. రాజకీయ పలుకుబడిని వినియోగించుకుంటూ, అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఓ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు కంటోన్మెంట్ పరిధిలోని స్థలంలో జీహెచ్ఎంసీ అనుమతులు తీసుకొని భారీ నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. కంటోన్మెంట్ ఆరో వార్డు, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌ల సరిహద్దులో వెలిసిన మాధవరం ఎస్టేట్స్‌కు సంబంధించి కంటోన్మెంట్ బోర్డు నుంచి ఎలాంటి భవన నిర్మాణ అనుమతులు తీసుకోలేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ విషయమై మూడేళ్ల క్రితమే బోర్డు అధికారులు నోటీసులు జారీ చేయడంతో పాటు, భవనం గోడలకు నోటీసుల ప్రతులను కూడా అంటించారు. అయినప్పటికీ యజమానులు నిర్మాణాన్ని యథావిధిగా కొనసాగించినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నగరానికి చెందిన ఓ ఎమ్మెల్యే మాధవరం ఎస్టేట్స్‌పై బోర్డు ఉన్నతాధికారులకు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. కంటోన్మెంట్ పరిధిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ఫిర్యాదులో ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో బోర్డు అధికారులు మరోసారి నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశారు. అలాగే తమ పరిధిలోకి వచ్చే స్థలానికి జీహెచ్ఎంసీ అధికారులు ఎలా అనుమతులు జారీ చేశారంటూ జీహెచ్ఎంసీ అధికారులకు లేఖ రాశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చిన భవన అనుమతులను రద్దు చేయాలని లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, మాధవరం ఎస్టేట్స్‌కు జీహెచ్ఎంసీ అధికారులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కూడా జారీ చేసినట్లు సమాచారం. కంటోన్మెంట్ అధికారుల తాజా నోటీసుల నేపథ్యంలో ఆ ప్రాజెక్టుకు సంబంధించిన మార్టిగేజ్‌ను విడుదల చేయకుండా పెండింగ్‌లో ఉంచినట్లు తెలిసింది. ఈ వ్యవహారం రాజకీయంగా మరింత చర్చనీయాంశంగా మారుతోంది.

# బషీరాబాద్ మండలం నుండి శ్రీశైలంకి శివస్వాములు పాదయాత్ర

### -శ్రీశైలానికి శివ స్వాములు భక్తి పూర్వక పాదయాత్ర

**బషీరాబాద్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం వివిధ గ్రామాల నుండి బషీరాబాద్ మండల కేంద్రం అయ్యప్ప టెంపుల్ శివ స్వాములు గురు స్వామి వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో 15 మంది శివ స్వాములు, జీవన్గి ఈశ్వరుని టెంపుల్ శివ స్వాములు పదిమంది శివలు నాగయ్య స్వామి ఆధ్వర్యంలో, నవాంద్గి సంగమేశ్వర శివ స్వాములు గురుస్వామి మాధవరెడ్డి ఆధ్వర్యంలో 20 మంది శివ స్వాములు బయలుదేరారు. వివిధ గ్రామాల నుండి శ్రీశైలం క్షేత్రానికి శివ స్వాములు భక్తి శ్రద్ధలతో గురువారం పాదయాత్రగా బయలుదేరారు. శివనామస్మరణ భజనలతో ఆధ్యాత్మిక వాతావరణంలో సాగుతున్న ఈ పాదయాత్రలో పలువురు భక్తులు పాల్గొన్నారు. మార్గమధ్యంలో గ్రామాల ప్రజలు స్వాములకు ఘనంగా స్వాగతం పలుకుతూ ఈ పాదయాత్ర శివ భక్తుని ప్రతిబింబిస్తూ భక్తుల్లో విశేష ఉత్సవాన్ని నింపింది.







# చిలుకూరు 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గున్నాల గోపాల్ రెడ్డి

### - ఇంటింటి ప్రచారంలో కమలం జోరు



**మొయినాబాద్ :ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు 22వ వార్డు నుంచి బీజేపీ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా గున్నాల గోపాల్ రెడ్డి బరిలోకి దిగారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల మద్దతు కూడగట్టుకుంటున్నారు. కమలం పువ్వు గుర్తుతో సాగుతున్న ఈ ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటూ ముందుకు సాగుతున్నది. ఈ సందర్భంగా గున్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ఇంటింటి ప్రచారం చేపట్టామని తెలిపారు. వార్డులో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొయినాబాద్ మున్సిపాలిటీ పేరును “చిలుకూరు బాలాజీ మున్సిపాలిటీ”గా నామకరణం చేస్తామని ఆయన ప్రకటించారు. చిలుకూరు బాలాజీ స్వామి ఆశీస్సులతో ప్రాంత అభివృద్ధి వేగవంతం చేస్తామని తెలిపారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పుకు బీజేపీనే సరైన ఎంపిక అని గోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఆయన చిలుకూరు ప్రజలను కోరారు,

# శివ దీక్షతో మదినిండా మనోహరుడే



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 05 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోఓం నమః శివాయ నామస్మరణల మధ్య శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం శివభక్తితో నిండిన వాతావరణం నెలకొంది. శివ స్వాముల పట్ల అపారమైన భక్తి, సేవాభావంతో పాల నరేష్ స్వామి శ్రీ శ్రీ కమ్మరి భూపాల్ చారి గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ద్వాదశ జ్యోతిర్లింగల మహా పడి పూజ నిర్వహించడం జరిగింది. అనంతరం శివ స్వాములకు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చౌడాపూర్,కొందుర్గు, చౌదరిగూడెం,మండలాల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన శ్రీ కమ్మరి భూపాల చారి గురుస్వామి ఆధ్వర్యంలో సుమారు 400 మంది శివస్వాములకు అన్నప్రసాద వితరణ జరిపారు. అ న్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివనామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. గురుస్వామి భూపాల్ చారి మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరు దైవ చింతన అలవార్చుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రవంంలో చౌడాపూర్ గురుస్వాములు కమ్మరి నర్సింలు,ఎరుకలి యాదయ్య,పాల చంద్రకాంత్,ఆయ గ్రామాల గురుస్వాములు,శివ స్వాములు,భక్తులు, పాల్గొన్నారు.

# ఘనంగా మారెమ్మల విగ్రహ ప్రతిష్టాపన



**బషీరాబాద్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కొర్విచేడ్ గ్రామంలో మారెమ్మల విగ్రహ ప్రతిష్ట ఘనంగా హోమం నిర్వహించి, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కలు తీర్చుకున్నారు, మారెమ్మల విగ్రహాలు వాడవాడలా నుండి తిరిగి అమ్మవారి గుడిలో ప్రతిష్ట అర్పణం నిర్వహించారు, అమ్మలవారికి మధ్యాహ్నం పిండి వంటలు చేసుకుని అమ్మవారికి సమర్పించి వారి మొక్కలు తీర్చుకున్నా, సర్పంచ్ గ్రామ పెద్దలు హోమం కార్యక్రమంలో కూర్చొని అమ్మ మారెమ్మ తల్లి మా గ్రామాన్ని చల్లగా చూడమ్మా పాడిపంటలతో గ్రామస్తులందరినీ చల్లగా చూడాలని అని మొక్కులు మొక్కుకున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి నవీన్ రెడ్డి ఉపసర్పంచ్ బి అనిల్ కుమార్, గ్రామ పెద్దలు పాండురంగారెడ్డి, సంజీవరెడ్డి, శ్రీధర్ రెడ్డి, అనంతరెడ్డి(రాము) సాయి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వడ్ల రాములు, మాజీ సర్పంచ్ కే హనుమప్ప, పోలీస్ భీమప్ప, దేవేంద్రప్ప, పరుశురాం, యువకులు మహిళలు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ కొలి వెంకటేశ్వర్.



**ధారూర్ ఫిబ్రవరి 05( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో మహిళా సంఘాల బలోపేతానికి కీలకంగా నిలిచే మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి గురువారం గ్రామ సర్పంచ్ కొలి వెంకటేశ్వర్. గ్రామ ఉపసర్పంచ్ మదారి సంగీత యాదప్ప తో కలసి భూమి పూజ నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు రూ. 10 లక్షల నిధులతో ఈ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొలి వెంకటేశ్వర్ మాట్లాడుతూ...గ్రామ మహిళా సంఘాల సమావేశాలు. శిక్షణ కార్యక్రవ ాలు వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక స్థలం అవసరం ఉండటంతో మహిళా సమాఖ్య భవనాన్ని నిర్మిస్తున్నామని భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకా శం కలుగుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నిర్మాణ పనులను నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సమీర్. గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్. గ్రామ పాలన అధికారి సయ్యద్ సమీర్. వికారాబాద్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లాల్ మొహమ్మద్. వార్డు మెంబర్లు బేగరి రవీందర్. ప్యాట శ్రీశైలం. పార్టీ నాయకులు వడ్ల శ్రీనివాస్. వడ్డే ఎల్లప్ప. సానం నర్సింలు. వడ్ల రమేష్. శేఖర్. మదారి యాదప్ప. గ్రామ పెద్దలు మల్లారెడ్డి. శివకుమార్. గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగారం గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు.



**ధారూర్ ఫిబ్రవరి 05( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగారం గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మి శ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలను గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో గ్రామ ఉపసర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్. గ్రామ పెద్దలు వీరేందర్ రెడ్డి. జైదుపల్లి రామకృష్ణారెడ్డి. కుర్వ బిచ్చయ్య. కారోబర్ నందు. గ్రామస్తులు మల్లేష్ గౌడ్. జంగం అంజయ్య. ఎండి సోను. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ లో చేరిన నాయకులు

**-గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే**



**తాండూరు ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. గురువారం రోజు తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తాండూరు పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ కు గులాబీ ఽలత్యంత ప్రాధాన్యత నిచ్చే నాయకుడిగా పైలెట్ రోహిత్ రెడ్డి పై నమ్మకముందనారు. కాంగ్రెస్ పార్టీలో ఇమడలేకనే ఆ పార్టీ ని వీడి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని అనేకమంది యువకులు చేయి పార్టీకి బాయ్ బాయ్ చెప్పి కారు కు జై కొడుతున్నారని చెప్పారు. ఇక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవడం ఖాయం అయిపోయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రక్తసంబంధికుల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలు మానుకోవాలి!

**-మనోహర్ రెడ్డి నాయకత్వాన్ని కోరుతున్న ప్రజలు**

**-రూ 90 కోట్లతో పాత తాండూర్ వంతెన నిర్మాణం**

**-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పక్కాస్థానికుడే**

**-విమర్శలకు అర్థం ఉండాలి**

**-దౌర్జన్యాలు చేసేది మీరు మాకే నీతులు చెప్తారా**

**-డాక్టర్ సంపత్ కుమార్ ను మోసం చేసింది ఎవ్వరు**

**-అప్పట్లో మనోహర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేశారు!**

**ఎమ్మెల్యేను విమర్శించేటప్పుడు ఆత్మ విమర్శ చేసుకోవాలి**

**-గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్**



**తాండూరు ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి :-** తాండూర్ నియోజకవర్గంలో ప్రశాంత వంతమైన పాలన జరుగుతుంటే చూసి ఓర్వలేకనే రక్తసంబంధీకుల పైనే చిచ్చు పెట్టే రాజకీయాలు చేస్తున్నారని వికారాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళి కృష్ణ గౌడ్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని పరోక్షంగా విమర్శించారు. గురువారం రోజు పట్టణ శివారులోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు కీలక అంశాలను మీడియా ముందు బయట పెట్టారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి 1996లోనే తాండూరు ప్రజలతో వ్యాపార సంబంధాలు ఉన్నాయని చెప్పారు. 2002 లో తాండూరు పట్టణం శాంతినగర్లో సొంత ఇల్లు కూడా ఉందనేది మర్చిపోయారు అన్నారు. ఆరు పనులు చేసేటప్పుడు అర్థం పడటం లేని విధంగా చేయొద్దని విమర్శించారు. మనోహర్ రెడ్డి పిల్లలు కూడా ఇక్కడే చదువుకున్నారని వారి చదువులతో పాటు తాండూరు తో ఉన్న అనుబంధంతోనే ప్రజలు శాసనసభకు పంపించారని గుర్తు చేశారు. ఒకరి పైన విమర్శలు చేసే ముందు తాను ఎక్కడ చదువుకున్నది గుర్తుంచుకోవలసిన అవసరం ఉందన్నారు. దౌర్జన్య రాజకీయాలు చేస్తున్నారని విమర్శించే ముందు ఎవరు దౌర్జన్యాలు చేశారో తాండూరు పట్టణ ప్రజలకు అందరికీ తెలుసని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నాము కదా అని బడిని గుడిని కూడా వదల్లేదని విమర్శించారు. గురు శిష్యుల మధ్య చిచ్చులు పెట్టే విధంగా మాట్లాడే తీరు బాగాలేదని చెప్పారు. అక్రమంగా మైనింగ్ చేసి 30శాతం వాటా అడిగింది ఎవరనీ ప్రశ్నించారు. అదేవిధంగా బెంటునేట్ మైనింగ్ పై బెదిరింపులు చేయలేదా ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. మూడవ వార్డుకు చెందిన అంజాత్ ఖాన్ అనే వ్యక్తిని ఎమ్మెల్యే వర్గీలు బంధించారని 40 లక్షల డబ్బులు కూడా అందజేసే ప్రయత్నం చేశారని చెప్పే మాటలు అప్పట్లో 100 కోట్ల స్టోరీ గుర్తుకొస్తుంది అన్నారు. ఇవన్నీ కట్టు కథలు మానుకొని ప్రజలకు ఏమీ హామీ ఇయాలో చూడాలన్నారు. కోటపల్లి అభివృద్ధి కోసం ఇచ్చిన హామీ ప్రకారం నిలబెట్టిన ఘనత మనోహర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఉత్తుత్తి హామీలు ఇచ్చే నేతగా మిగిలిపోయారని విమర్శించారు. తాండూర్ మున్సిపాలిటీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిపిఆర్ సిద్ధం చేసి రూ 1000 కోట్ల ప్రతిపాదనలు పంపారని చెప్పారు. మంచి రాజకీయాలు చేసే విధంగా రూపకల్పన చేయాలన్నారు. కక్ష సాధింపు రాజకీయాలకు తాండూరు ప్రజలు కట్టడి చేశారని చెప్పారు. ప్రస్తుతం జరగనున్న తాండూరు పురపాలక సంఘం ఎన్నికలలో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ జెండా పట్టిన ప్రతి కార్యకర్తను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాయ మాటలు చెప్పే నాయకులను నమ్మొద్దు అన్నారు.

# తాండూర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం

**-కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి**

**-అభివృద్ధికి బాటలు వేయండి**

**-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు ఫిబ్రవరి 5ప్రజా జ్యోతి :-** తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రజలకు సూచించారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని వార్డ్ నెంబర్ –30, 23 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మీహరాజ్ బేగం, దొరశెట్టి సత్యమూర్తి కి మద్దతుగా ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశానికి తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలనీ ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మున్సిపల్ చైర్మన్ గా ఉంటే తాండూర్ మరింతగా అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు. అదేవిధంగా తాండూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అనేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పారు. రానున్న మూడేళ్ల కాలంలో తాండూర్ పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతుంది అన్నారు. ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నందుకే తాండూర్ పట్టణంలోని అనేకమంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. ఇంతవరకు ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేని నాయకులు లేనిపోని మాయమాటలు చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థులు కౌన్సిలర్ గా విజయం సాధించిన తదుపరి వార్డులలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజలు ఉన్నారు.

# విధి నిర్వహణలో అలసత్వం వద్దు.

**- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.**

**- వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి.**

**- జిల్లా వైద్య అధికారి డాక్టర్ స్వర్ణకుమారి.**

**ధారూర్ ఫిబ్రవరి 05( ప్రజా జ్యోతి )** విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణ కుమారి సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రని గురువారం నాడు జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అటెండెన్స్ రిజిస్టర్ తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఔషధాల లభ్యత సిబ్బంది హాజరు వివరాలు రోగులకు అందుతున్నసౌకర్యాలపై ఆమె సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఔట్ పేషెంట్. ఇన్ పేషెంట్ వివరాలు. గర్భిణీ స్త్రీలకు అందుతున్నసేవలు కార్యక్రమాల అమలు పరిస్థితిని పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి వైద్య సేవలు అందించాలని అవసరమైన మందులు ఎల్లప్పుడూ స్టాక్‌లో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిశుభ్రత పై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఆమె వార్డు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని రోగులకు తాగునీరు. విశ్రాంతి సదుపాయాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు విశ్వాసం పెరగాలంటే సేవల నాణ్యత మెరుగుపడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ తనిఖీ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ...జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను దశలవారీగా తనిఖీ చేసి లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జ్యోతి. ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మత్తు వదిలి మైదానాలకు తరలాలి

**-కాడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి**

**-కొడంగల్‌లో సీఎం కప్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం**



**కొడంగల్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి న్యూస్ :** యువత మత్తుకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోకుండా క్రీడల వైపు మళ్లాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొడంగల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కాడ) స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొడంగల్ జడ్పీ హైస్కూల్‌లో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వము రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. యువత మత్తు అలవాట్లకు దూరంగా ఉండాలనే సంకల్పంతోనే ఈ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కొడంగల్ ప్రాంతంలో అద్భుతమైన క్రీడాకారులు ఉన్నారని, వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అవసరమైన నిధులను కేటాయిస్తూ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు కన్నం మధు, కాలేరు సురేష్, ఎండీఓలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, కార్యదర్శి నర్సింలు, హెడ్‌మాస్టర్లు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వెంకట్ రెడ్డి క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు. సాయంత్రం జరిగిన ముగింపు వేడుకలకు జిల్లా క్రీడా యువజన సంక్షేమ అధికారి అబ్దుల్ సత్తార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈరోజు కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ (బాలురు ఒ బాలికలు) విభాగాల్లో పోటీలు నిర్వహించగా, రేపు అథ్లెటిక్స్ పోటీలు జరగనున్నాయి.



# అభివృద్ధి అనే నినాదాన్ని ఆదర్శంగా తీసుకున్న కుమ్మరిపల్లి గ్రామ సర్పంచ్ వర్త్య దివ్య పాండరి

## - అంగన్వాడి భవనం పనులు ప్రారంభం.

**ధారూర్ ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి)** గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలనె ఉద్దేశంతో అభివృద్ధి అనే నినాదాన్ని ఆదర్శంగా తీసుకున్న కుమ్మరపల్లి గ్రామ సర్పంచ్ వర్త్య దివ్య పాండరి. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలో నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రతి వార్డులో ఏమేమి సమస్యలు ఉన్నాయో తెలుసుకొని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకూగుతున్నారు. గురువారం నాడు గ్రామంలో చిన్న పిల్లల కోసం అంగన్వాడీ సెంటర్ భవనం నిర్మాణం కు పనులు ప్రారంభించారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదం ఆదర్శంగా తీసుకొని చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చదువుకు ఎవరు దూరం కాకుండా చిన్ననాటి నుండే పిల్లలకు చదువు ముఖ్యమని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అంగన్వాడి సెంటర్ ను మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. దీంతో గ్రామ



ప్రజలు సర్పంచ్ వర్త్య దివ్య పాండరని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదమ్మ. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండి సేవ చేస్తా.. ఆదరించండి

### - బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుర్వ మంగమ్మ మల్లేష్

**చేవెళ్ల, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):** వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుర్వ మంగమ్మ మల్లేష్ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుర్వ మంగమ్మ మల్లేష్ 7 వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తు లను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడం తన లక్ష్యమని, ఓటుతో ఆదరించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ పాలన లో గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ముందుండేదని పేర్కొన్నారు. రహదారులు, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో అభివృద్ధి జరిగిందని తెలిపారు. అయితే గత ఒకటి రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో విఫలమైందని విమర్శించా రు. గ్రామ ప్రజల అవసరాలు, సమస్యలు తనకు బాగా తెలుసని, గెలిపి స్తే ప్రతి ఇంటి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించేందుకు కృషి



చేస్తాన న్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, వృద్ధులకు సాయం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం ఇస్తే వార్డును మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని, ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేస్తానని కుర్వ మంగమ్మ మల్లేష్ పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# తాండూర్ మున్సిపల్ పీఠం మాదే

**-మేనిఫెస్టో విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**



**తాండూరు ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి:-** తాండూర్ పురపాలక సంఘం ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించి మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరవేస్తామని చెప్పారు. తాండూర్ మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో జరుగబోయే అభివృద్ధి పనులపై రూపొందించిన మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాండూర్ పురపాలక సంఘం చైర్మన్ అభ్యర్థిగా పదవ వార్డుకు చెందిన పట్లోళ్ళ నర్సిములు ను పార్టీ అధిష్టానం ఖరారు చేసిందన్నారు. అన్ని వార్డు ల అభ్యర్థులు ప్రజలతో మమేకమై ఘణ విజయం సాధించాలని సూచించారు. తాండూర్ పట్టణంలోని సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్ కృషితో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల్ రెడ్డి, రాజు గౌడ్, డాక్టర్ సంపత్ కుమార్, శ్రీనివాస్, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఓవర్ లోడ్ వాహనాలపై పోలీసుల నిఘా

**-నిబంధన నిబంధనలకు విరుద్ధమైతే వదిలిపెట్టం**

**-రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి**



**తాండూరు ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి :-** తాండూరు మండల పరిధిలోని మల్కాపూర్, ఓగిపూర్, కరన్ కోట్, కర్ణాటక సరిహద్దుల నుండి ట్రాక్టర్లు లారీలపై అత్యధికంగా అధిక లోడుతో వెళుతున్న వాహనాలపై కరన్ కోట్ పోలీసులు గట్టి నిఘా పెట్టారు. లారీలు ట్రాక్టర్ల బాడీలను మించి తరలిస్తున్న లారీలు ట్రాక్టర్ల ను స్వాధీనం చేసుకుని డ్రైవర్ల పై కేసులు నమోదు చేసినట్లు రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక లోటుతో వెళుతున్నా వాహనాలతో ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. అదిక లోడ్ తో పాటు అత్యంత వేగంగా వెళుతున్న వాహనాలను ఇక వదిలిపెట్టె ప్రసక్తి లేదని హెచ్చరించారు. క్వారీల నుండి తరలించే గోడ రాయి రోడ్ల పైన పడడంతో ప్రయాణికులకు ప్రమాదకరంగా మారుతున్నాయని చెప్పారు. పలు నాపరాతి గనుల నుండి పాలిషింగ్ యూనిట్లకు తరలించే వాహనాలలో 5 లారీలు, ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని చెప్పారు. గురువారం చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్ లో కరన్ కోట్ ఎస్సై రాథోడ్ వినోద్, పోలీస్ కానిస్టేబుల్లు ఉన్నారు.

## జోరుగా ప్రేమ్ సాగర్ ఎన్నికల ప్రచారం

**ప్రజా సేవకై పోటీ చేస్తున్న**



**మేడ్చల్, ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి):** వార్డు అభివృద్ధికి కృషి చేస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానని ఎల్లంపేట్ మున్సిపాలిటీ 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చిన్నోళ్ల ప్రేమ్ సాగర్ అన్నారు. గురువారం వార్డు పరిధిలో ఇంటింటికి తిరిగి కౌన్సిలర్ అభ్యర్థిగా తనను గెలిపించాలని జోరుగా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఓటర్లను కలుస్తూ వార్డులను సమస్యలను తెలుసుకుంటూ, తనును గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజల్లో ఉండి పనిచేసే తనకు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. 21వ వార్డు ఓటర్లు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని చిన్నోళ్ల ప్రేమ్ సాగర్ కోరారు. ప్రజాసేవ కోసమే కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని చిన్నోళ్ల ప్రేమ్ సాగర్ తెలిపారు. ప్రజలు సేవ చేసేందుకు ముందుకొచ్చిన తనను తప్పకుండా గెలిపిస్తారని భావిస్తున్నట్లు చిన్నోళ్ల ప్రేమ్ సాగర్ చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎల్లంపేట్ మున్సిపాలిటీలోనూ చైర్ పర్సన్ పీఠం కైవసం చేసుకుని మున్సిపాలిటీ అభివృద్ధికి పనిచేస్తుందన్నారు.